# స్వాతంత్ర్యానంతర తెలుగు, హిందీ కవిత - తులనాత్మక పరిశీలన

## (1947-1970)

## A Comparative Study of Post-Independence Telugu, Hindi Poetry (1947-1970)

డా॥ సి. భవానీదేవి

*Dr. C. Bhavani Devi*

# స్వాతంత్ర్యానంతర తెలుగు, హిందీ కవిత తులనాత్మక పరిశీలన (1947-1970)

# A Comparative Study of Post-Independence Telugu, Hindi Poetry (1947-1970)


డా॥ సి. భవానీదేవి

Dr. C. Bhavani Devi


ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి
2002 సం॥లో పిహెచ్.డి. డిగ్రీ పొందిన సిద్ధాంత వ్యాసం

Awarded Ph.D. Degree in the year 2002
from Osmania University

# భారతీయ సాహిత్యభావన మార్గంలో భవానీదేవి

– *ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి*

Comparative literature emerged as a new discipline to counteract the notion of the autonomy of notional literatures. Its ultimate goal, though it is doubtful whether that can be ever be achieved, is to visualise the total literary activities of man as a single universe.

***– Sisir Kumar Das***

Why Comparative Indian Literature?

ఏ అంశంలోనైనా తులనాత్మక అధ్యయనం ఒక సామాజిక అవసరం. మానవుడు తాను సాధించిన జ్ఞానాన్ని సాటి మానవులకు పంచడం, వాళ్ళ జ్ఞానాన్ని తాను స్వీకరించడం – దీనిని ఆదానప్రదానాలంటాం. ఆదానప్రదానం (ఇచ్చిపుచ్చుకోవడం) ద్వారా మన జ్ఞానం విస్తృతమౌతుంది. అంతేకాదు, మన జ్ఞానాన్ని ఇతరుల జ్ఞానంతో పోల్చి చూడడానికి అవకాశమేర్పడుతుంది. దీని ద్వారా మనిషి సంపూర్ణ మానవుడుగా ఎదగడానికి వీలు కలుగుతుంది. ఇది ఒక శాస్త్రీయ క్రమం. విశాలమైన బాహిర ప్రపంచాన్ని విస్మరించి బావిలో కప్పలాగా మిగిలిపోయి మనకు తెలిసిందే సర్వస్వం అనుకోవడం అశాస్త్రీయధోరణి. పక్కవాడిని చూచి నేర్చుకోవడం మంచి లక్షణం.

ప్రపంచం అనేక వైరుధ్యాలతో, వైవిధ్యంతో నిండి ఉంది. భౌగోళిక సరిహద్దులు, విశ్వాసాలు, వేషభాషలు, ఆచారవ్యవహారాలు, ఆర్థిక సాంఘిక స్థితిగతులు వంటివి ప్రపంచ మానవుల మధ్య ఎన్నో భేదాలను సృష్టించాయి. ఒక ప్రజాసమూహం ఇంకో ప్రజాసమూహం పూర్తిగా భిన్నంగా ఉండేట్లు చేశాయి. వీటి ద్వారా హెచ్చుతగ్గుల గొడవలు పుట్టాయి. ముందువెనుకల వివాదాలు పుట్టాయి. ప్రపంచంలోని వైవిధ్యాన్ని బహుళతను, వైరుధ్యాన్ని గుర్తిస్తూనే తులనాత్మకంగా పరిశీలిస్తే ప్రపంచ మానవ జీవితంలోని తేడాలతో పాటు సాదృశ్యాలు కూడా తెలుస్తాయి. తులనాత్మకంగా అధ్యయనం చేస్తే ఏ జాతి కన్నా మరో జాతి, ఏ భాష కన్నా మరో భాష, ఏ కులం కన్నా మరో కులం, ఏ మతం కన్నా మరో మతం, ఏ ప్రాంతం కన్నా మరో ప్రాంతం ఏ రకంగానూ ఎక్కువా కాదు, తక్కువా కాదు అనే అవగాహన కలుగుతుంది. తులనాత్మక

పరిశీలనవల్ల చాలా సంక్లిష్టంగా కనిపిస్తున్న ప్రపంచం చాలా సరళతరంగా దర్శనమిస్తుంది. కౌగిలికి అబ్బని ప్రపంచం పిడికిట్లో బొమ్మగా అవుతుంది. భాష ఏదైనా, మతం ఏదైనా, దేశం ఏదైనా, కులం ఏదైనా, ప్రాంతం ఏదైనా వాటన్నిటిలో ఒక మనిషి ఉన్నాడు. ఆ మనిషి మానవజాతి చరిత్రను నిర్మించుకుంటూ వస్తున్నాడు. మానవుడు క్రమక్రమంగా విస్తరిస్తున్నాడు అన్న వాస్తవం తులనాత్మక అధ్యయనం ద్వారా అర్థమౌతుంది. ఆది నుంచీ నేటిదాకా మనిషి చేస్తున్న పని ఒక్కటే. బ్రతుకుతెరువుకు గుద్దులాట (struggle for existence). తులనాత్మక అధ్యయనం "కోటానుకోట్ల నరులొక మేటి జగన్మాతృసుతులు" (గుర్రం జాషువ) అన్న జ్ఞానం కలిగిస్తుంది.

ప్రపంచ సాహిత్యం ప్రపంచ మానవుల సామూహిక సృష్టి. ప్రపంచ మానవ జీవితంలోని వైవిధ్యం, వైరుధ్య సాదృశ్యాలు ఆ సాహిత్యంలో విమర్శనాత్మకంగా, కళాత్మకంగా ప్రతిఫలిస్తాయి. ఈ సాహిత్యాన్ని తులనాత్మకంగా అధ్యయనం చేయడం ఒక సామాజిక అవసరం. చరిత్రకు కళాత్మకరూపమే సాహిత్యం. తులనాత్మక సాహిత్యాధ్యయనం ప్రపంచ మానవులలోని భేదాలను, వైరుధ్యాలను అవగాహన కలిగిస్తూనే, వాటికవతలగల ఒక నిసర్గ మానవుని చూడటానికి కూడా వీలు కల్పిస్తుంది. ఆ నిసర్గ మానవుడిని కలుసుకోడానికే తులనాత్మక అధ్యయనం అవసరం. ఏ సామాజికాంశాన్నైనా శాస్త్రీయంగా అర్థం చేసుకోవాలంటే తులనాత్మక అధ్యయనం శక్తివంతమైన పనిముట్టు.

భారతదేశం వంటి బహుభాషా, బహుమత, కుల వర్గ వైరుధ్యాల సమాజంలో తులనాత్మక అధ్యయనం చాలా అవసరం. Comparison is right reason for us because, one, we are multilingual, and two, we are third world – Amiya Deve – Towards comparative Literature. అయితే మనదేశంలో తులనాత్మక సాహిత్యాధ్యయనం ఇటీవలి పరిణామమే. తెలుగులో మరీ ఆలస్యంగా మొదలయ్యింది. ఆలస్యంగా మొదలైనా తర్వాత కూడా వేగవంతం కాలేదు. ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయాలలోని హిందీశాఖల్లో ఎక్కువగా తులనాత్మక సాహిత్యాధ్యయనం జరుగుతున్నది. తెలుగు విశ్వవిద్యాలయంలోని తులనాత్మక అధ్యయన శాఖలో బాగా జరుగుతున్నది. నిజానికి ఈ ప్రక్రియ ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఆదర్శవంతంగా జరగాలి. అక్కడ పరిశోధనలు

ఇంకా మొలకదశలోనే ఉన్నట్లుంది. భవిష్యత్తులో అక్కడ గొప్ప పరిశోధనలు జరగడానికి అవకాశముంది. ఇతర రాష్ట్రాలలోని తెలుగు శాఖలు కూడా ఈ దిశలో కొంత కృషి చేస్తున్నాయి.

గంధం అప్పారావు, కె. వెంకటేశాచార్య వంటి పండితులు భిన్న భాషా సాహిత్యాలను తులనాత్మకంగా అధ్యయనం చేసే పనిని 20వ శతాబ్దం ఎనిమిదో దశకంలో ప్రారంభించారు. అప్పట్నుంచి ఇంకొందరు ఈ దిశలో కృషి చేశారు. రాజారావు గురజాడ జార్జి బెర్నార్డ్ షాలను తులనాత్మకం పరిశోధించారు. యువి నరసింహమూర్తి 19వ శతాబ్ది ఆధునిక భారతీయ నాటకాలతో కన్యాశుల్క నాటకాన్ని పోల్చి అధ్యయనం చేశారు. ఎస్. గంగప్ప అన్నమయ్యలాంటి ఇతర భారతీయ కవుల మీద పరిశోధించారు. ఆర్వీయస్ సుందరం తెలుగు తమిళ సాహిత్యాల తులనాత్మక పరిశీలన చేశారు. ఏమైనా తెలుగులో తులనాత్మక సాహిత్యాధ్యయనం చాలా మెల్లగానే నడుస్తున్నది. తులనాత్మక సాహిత్యాధ్యయనం అనే బట్టను తెలుగువాళ్ళు ఇంకా చేతిమగ్గాలతోనే నేస్తున్నారు. మరమగ్గాల స్థాయికి ఇంకా చేరలేదు. ఈ కృషిలో భాగమే డా. సి.భవానీదేవిగారి "స్వాతంత్ర్యా నంతర తెలుగు హిందీ కవిత - తులనాత్మక పరిశీలన (1947-70)".

డా. సి. భవానీదేవి కవి, విమర్శకులు, చక్కని వక్త, మంచి సభా నిర్వాహకులు. సాహిత్యాన్ని చదువుకొని సాహిత్యరంగంలోనే ఉద్యోగం చేస్తున్నా, సాహిత్యంతో సంబంధం లేకుండానే గడిపేస్తున్న వాళ్ళున్న సమాజంలో డా. భవాని సాహిత్యం చదువుకొని, సాహిత్యేతర రంగంలో ఉద్యోగం చేస్తున్నా, సాహిత్యాన్ని విస్మరించకుండా నిరంతరం రచనా వ్యాసంగం కొనసాగిస్తున్నారు. ఆమె పరిశోధనాగ్రంథమే ఇది. ఇప్పటికే ఈమె ఇరవైఐదు పుస్తకాలు ప్రచురించారు. ఇప్పుడీ గ్రంథాన్ని పాఠకులకందించారు.

1947-70 మధ్య రెండున్నర దశాబ్దాలలో తెలుగు హిందీ భాషలలో వచ్చిన విభిన్న రకాల కవిత్వాలను పోల్చి పరిశీలించారు. తులనాత్మక పరిశోధకులకు ఉండవలసిన మొదటి అర్హత పరిశోధనకు తీసుకున్న రెండు భాషా సాహిత్యాల సంపూర్ణ అవగాహన. రెండవ అర్హత వాటిలోని భేద సాదృశ్యాలను గుర్తించే నేర్పు. మూడవ అర్హత ఆ భేదసాదృశ్యాలను సందర్భ

శుద్ధితో సమన్వయం చేసి వివేచించగల శక్తి. నాల్గవది, అత్యంత ముఖ్యమైనది, తులనాత్మక అధ్యయనంలో ఆత్మాధిక్యతకు గాని, ఆత్మన్యూనతకు గాని లోనుకాకుండా, నిలకడగా నిలబడి పరిశోధన ఫలితాలను వివేచించగల ఓర్పు, ఈ నాలుగు అర్హతలు భవానీదేవికున్నాయి. ఈ గ్రంథంలోని ప్రతి పుట ఇందుకు నిదర్శనం. తెలుగులోని అభ్యుదయ, ప్రయోగవాద, వచన, సంప్రదాయ కవితలతో హిందీలోని ప్రగతివాద, ప్రయోగవాద, నయీ, పరంపరవాద కవితల్ని జతచేసి భవానీదేవి చక్కని విమర్శ గ్రంథం రాశారు. ఇందుకోసం ఆమె తెలుగు హిందీ కవిత్వాలనేగాక, రెండు భాషల సాహిత్య చరిత్రను, విమర్శాగ్రంథాలను, చరిత్ర గ్రంథాలను అనేకం చదివారు. ఆ చదువు ఈ గ్రంథానికి మౌలికతను సంతరించి పెట్టింది. భారతీయ సాహిత్య భావన పరిపుష్టం కావడానికి ఈ గ్రంథం సహకరిస్తుంది.

"కవిత్వ కార్యక్షేత్రం సమాజం. లక్ష్యం కూడా సమాజమే" (పు.9) వంటి ఆరోగ్యకరమైన ఆలోచన గల భవానీదేవి, ఈ పునాదిపైనే ఈ గ్రంథ సౌధాన్ని నిర్మించారు. ఆచార్య ఎస్వీ రామారావుగారి పర్యవేక్షణలో భవానీదేవి చేసిన ఈ పరిశోధన కొంత ఆలస్యంగానైనా పాఠకులకు అందుబాటులోకి రావడం సంతోషదాయకం. భవానీదేవి తన భావాలను మరింత పదును పెట్టుకొని, తనలో మిగిలిఉన్న కొన్ని చిన్నచిన్న వైరుధ్యాలను తానే పరిష్కరించుకొని, తులనాత్మక దృష్టితో మరింత కృషి చేయవలసిన అవసరం ఉంది.

అన్ని రకాల సాహిత్య విమర్శలను గౌరవిస్తూనే తులనాత్మక సాహిత్య విమర్శ మరింత విశిష్టమైందని భావిస్తూ ఆ విమర్శ రంగంలో కృషి చేసిన భవానీదేవికి తెలుగు హిందీ సాహితీపరుల తరపున శుభాకాంక్షలు తెలుపుతున్నాను.

తేది : 29-10-10

❖ ❖ ❖

# స్వాతంత్ర్యానంతర తెలుగు, హిందీ కవిత తులనాత్మక పరిశీలన (1947-1970)

## విషయసూచిక

### మొదటి అధ్యాయం
### కవిత్వం-సమాజం


1. కవితా స్వరూపం 1
2. కవిత్వ ఆవిర్భావం 1
3. కవిత్వ నిర్వచనం 3


### రెండవ అధ్యాయం
### స్వాతంత్ర్యోద్యమం - తొలినాటి సమాజ, సాహిత్యాలు


1. సమకాలీన పరిస్థితులు 12
2. కవిత్వ ధోరణులు
   - i) సంస్కరణ కవిత్వం 26
   - ii) దేశభక్తి కవిత్వం 47
   - iii) భావ కవిత్వం 64
   - iv) ఛాయావాదం 73
   - v) తులనాత్మక వివేచన 81


### మూడవ అధ్యాయం
### అభ్యుదయ, ప్రగతివాద కవిత


1. అభ్యుదయ కవిత
   - i) ఆవిర్భావం 84
   - ii) రచయితల సంఘ ప్రణాళిక 88
   - iii) అభ్యుదయ కవిత్వం 91
2. ప్రగతివాద కవిత
   - i) ఆవిర్భావం 133
   - ii) వికాసం 135
   - iii) ప్రగతిశీల కవిత 136
3. తులనాత్మక వివేచన 170

## నాలుగవ అధ్యాయం
## ఉభయభాషల్లో ప్రయోగవాదకవిత


1. తెలుగులో ప్రయోగవాద కవిత
    - i) ఆవిర్భావం-వికాసం 174
    - ii) కవితాలక్షణాలు 176
2. హిందీలో ప్రయోగవాదకవిత
    - i) ఆవిర్భావం-వికాసం 199
    - ii) కవితాలక్షణాలు 202
3. తులనాత్మక వివేచన 218


## ఐదవ అధ్యాయం
## వచనకవిత - నయీకవిత


1. వచనకవిత 220
    - i) ఆవిర్భావం-వికాసం 223
    - ii) కవితాలక్షణాలు 225
2. నయీకవిత 251
    - i) ఆవిర్భావం-వికాసం 251
    - ii) కవితాలక్షణాలు 254
3. తులనాత్మక వివేచన 289


## ఆరవ అధ్యాయం
## ఉభయభాషల్లో సంప్రదాయ కవిత


1. తెలుగు సంప్రదాయ కవిత 295
    - i) వికాసం 296
    - ii) కవితాలక్షణాలు 303
2. హిందీ పరంపరవాద సంప్రదాయకవిత
    - i) వికాసం 313
    - ii) కవితాలక్షణాలు 315
3. తులనాత్మక వివేచన 323

ముగింపు 327

ఉపయుక్త గ్రంథసూచి 335

# మొదటి అధ్యాయం
# కవిత్వం - సమాజం

## 1. కవితాస్వరూపం :

కవిత్వమెంత పురాతనమో అంత అధునాతనమైనది. సాంకేతికంగా, వైజ్ఞానికంగా, శాస్త్రీయంగా రూపొందిన వర్తమానకాలంలో ఊహాశక్తి సంజనితమైన కవిత్వానికి అస్తిత్వమెంత వరకున్నదన్న ప్రశ్న నేటి కాలంలో ఎదురవుతున్నది. కవిత్వం ఒక అనుభూతి కళ. కాబట్టి మానవుడు జీవించి ఉన్నంత కాలం అతని మౌలిక ప్రవృత్తులైన సుఖదుఃఖాలు, రాగద్వేషాలు, పాపపుణ్యాలు, అధికార దర్పము, దైవభక్తి ఉన్నంతకాలం కవిత్వం జీవించి ఉంటుంది. కవిత్వమొక నది. సమాజంలోని మార్పుల కనుగుణంగా కవిత్వం కూడా నవ్య పరివర్తితమై, నిత్యనూతనమై, అనేక సంప్రదాయాలనూ, ఉద్యమాలనూ, భావ వీచికలనూ తనలో ఇముడ్చుకొని నిరంతర స్రోతస్వినిగా ప్రవహిస్తున్నది.

## 2. కవిత్వ ఆవిర్భావం :

సకల సాహితీ ప్రక్రియల్లో కవిత్వావిర్భావమే ప్రథమంగా జరిగింది. సుఖదుఃఖాల్లో, భావాతిరేక సమయాల్లో కవిత్వం మానవ హృదయాంతరాళాల్లోంచి పెల్లుబికి వచ్చింది. అతని వద్ద తన భావాలను దాచుకునే శక్తిలేదు. అది కవిత్వమై నాగరికతా పరిణామక్రమంలో బలపడుతూ వచ్చింది.

**"ప్రజలు బాగా ఆడి పాడేవారు. ఆటపాటల వల్ల తమ పంట బాగా పండుతుందని నమ్మేవారు. ఇది వారికి మరింత ఉత్సాహాన్నిచ్చింది. రెట్టింపు ఉత్సాహంతో పనిలో నిమగ్న మయ్యేవారు. సహజంగా వారి పంట దిగుబడి పెరిగింది."[1]**

ఇలా శ్రమను తగ్గించుకోవటానికీ, తన భావాలను ప్రోది చేసుకోవటానికీ, తన అనుభూతులను అభివ్యక్తీకరించటానికీ, కవిత్వాన్ని సరైన మార్గంగా, వాహికగా మానవుడు స్వీకరించాడు.

---

*1. మార్క్సిజం అండ్ పొయట్రీ – పుట 11.*
*"హిందీ కీ మార్క్సవాదీ కవిత – సమ్రాట్ కుమార్ " – పుట 24*

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/kbook.php?id=815](http://kinige.com/kbook.php?id=815)**

* * *

**Read other books of Dr. C. Bhavani Devi @**

**[http://kinige.com/kbrowse.php?via=author&id=260](http://kinige.com/kbrowse.php?via=author&id=260)**